**Eenadu**

# గ్రూప్-2 పరీక్ష నిర్వహణలో స్వల్పమార్పు

## ఒకరోజు ముందుగానే పేపర్-1,2

ఈనాడు, హైదరాబాద్: నవంబరు 12, 13 తేదీల్లో నిర్వహించాలనుకున్న గ్రూప్-2 పరీక్షలో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయి. 12న జరుపుతామన్న పేపర్-1, పేపర్-2లను ఒకరోజు ముందుగానే అంటే నవంబరు 11నే(శుక్రవారం) నిర్వహించనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. 12న అఖిలభారత స్థాయిలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్(ఐఎఫ్ఎస్) పరీక్ష ఉండడంతో గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలంటూ అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషన్ కార్యదర్శి పార్వతి సుబ్రమణ్యన్ తెలిపారు. 13నాటి(ఆదివారం) పేపర్-3, పేపర్-4 పరీక్షలో ఎలాంటి మార్పు లేదన్నారు. మారిన షెడ్యూల్ ప్రకారం నవంబరు 11న ఉదయం 10నుంచి 12.30 వరకు పేపర్-1(జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్), మధ్యాహ్నం 2.30నుంచి 5 వరకు పేపర్-2(చరిత్ర, రాజనీతి, సమాజం), నవంబరు 13న ఉదయం 10 నుంచి 12.30 వరకు పేపర్-3(ఆర్థికం, అభివృద్ధి), మధ్యాహ్నం 2.30నుంచి 5 గంటలవరకు పేపర్-4(తెలంగాణ ఉద్యమం, రాష్ట్రఆవిర్భావం) నిర్వహిస్తారు. కాగా 13న సీఏఫైనల్, సీపీఐపీసీసీపరీక్షలున్నందున ఆ రోజు కూడా పరీక్షలో మార్పులు చేయాలని అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు వస్తుండటం గమనార్హం.